స్థాపితము 1926 రిజిస్టర్ నెం.ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 162 *** హైదరాబాద్ శుక్రవారం 22-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

నాటుబోటు మునిగి 20 మంది మృతి

ముజఫర్‌పూర్, జూన్ 21: గాగమతి నదికి సంబంధించి పరగణాల్లో ఉన్న ఒకపాయలో నిన్న ఒక బోటులో ప్రయాణం చేస్తున్న పెండ్లివారు ఆ బోటు తలక్రిందులయిన ప్రమాదంలో చిక్కుకొని దాదాపు 20 మందికి పైగా చనిపోయారు. 9 శవాలు దొరికాయి. బోటులో 80 మందివరకూ ఉండిఉంటారని తెలుస్తున్నది. ఒడ్డుకు యీదుకు వచ్చిన ముగ్గురు కళాసులు పరారీ అయ్యారు. బోటు మునిగి నప్పుడు పాయలో పరదశే లేవట. ఒక శవానికి 126 రూపాయలుగల పర్సునంటి కట్టబడిఉంది.

జాతీయాదాయం 3.5 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 21: రెండో ప్రణాళికాంతానికి 14200 కోట్లు ఉన్న జాతీయాదాయం మూడో ప్రణాళిక మొదటి సంవత్సరం 61-62లో 14690 కోట్లకు అనగా 3.5 శాతం పెరిగింది. రెండో ప్రణాళికలో 20 శాతం పెరిగిన జాతీయాదాయం పటా 6 శాతం చొప్పున మూడో ప్రణాళికాంతానికి 80 శాతం పెరగాల్సి ఉంది. రెండో ప్రణాళికలో 80 శాతం పెరిగిన ధరల స్థాయి 61-62లో కొద్దిగా తగ్గిందట. ధరలసూచి 1961 మార్చిలోకన్న 1962 మార్చిలో 3.1 శాతం తక్కువ ఉన్నదట. ఆహార ధాన్యాల ధరలు మాత్రం పెరిగాయట.

కాశ్మీర్‌పై తీర్మానాన్ని ప్రతిపాదింపచేయ యు.ఎస్. ప్రయత్నం

ముడలి సమావేశం అమెరికా కోర్కెపై రేపటికి వాయిదా

న్యూయార్క్, జూన్ 21

భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై తిరిగి సమావేశమయినప్పుడు మండలిలో శాశ్వతసభ్యరాజ్యాలు కాని వెనిజులా, చిలీ ప్రతినిధులు ఈ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌లు ముఖాముఖి సంప్రదింపుల ప్రారంభించాలని వాదించారు.

భారత కాలమానంప్రకారం శుక్రవారం 00-30 నిమిషాలకు మండలి తిరిగి సమావేశమవుతుంది. రానున్న 24 గంటలలో కాశ్మీర్‌పై ఏదైన తీర్మానం ప్రతిపాదింపబడేదిలేనిది చూడాల్సి ఉన్నది. అమెరికన్ ప్రతినిధి ఎఫ్.టి. ప్లిమ్లన్‌కోర్కెపై ఈ సమావేశం పై సమయానికి వాయిదా వేయబడింది.

అమెరికా భద్రతామండలిలోని చిన్నరాజ్యాలతో సంప్రదించి కాశ్మీర్ సమస్యపై ఒక తీర్మానాన్ని యత్నిస్తున్నది. బల్గారియాను యునైటెడ్‌స్టేట్సు మండలించి చూచిన ఈ సమస్య తీర్మానాన్ని ప్రవేశపెట్టటానికి తన అశక్తతను వ్యక్తంచేసింది- భారత దేశం మండలిలోని అన్ని చిన్న రాజ్యాల మంది కాశ్మీర్ వివాదంపై తీర్మానం ప్రవేశపెట్టబడకుండా హామీని పొందింది. అతే బ్రిటన్ సహాయంతో గాని లేక స్వయంగా గాని యునైటెడ్‌స్టేట్సు తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశంలేక పోలేదు- వెనిజులాప్రతినిధి డాక్టర్ కార్లోస్ సోసారోద్రిగ్యుజ్ తన ప్రసంగంలో కొంత పాకిస్తాన్ అనుకూలంగానే కాన్పించాడు. భారత దేశం క్రింద గల కాశ్మీర్ భూభాగంలో ఏవో ఎన్నికలు జరిగినంత మాత్రాన అవి ప్లబిసైట్‌కు ప్రత్యామ్నాయం కాజాలవని సమితి తీర్మానాల ఉభయదేశాలు ఆమోదించాయి. కావున ప్లబిసైట్ జరగాల్సిందేనన్నాడు. బ్రిటన్ ఈతను స్వయంగా కాని ఇతర చిన్న దేశాలతో కలసికాని కాశ్మీర్‌పై భారత ఇచ్ఛకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రతిపాదింపనని హామీ ఇచ్చాడు.

సోవియట్ రష్యా యుద్ధాన్ని కోరడంలేదు

కృశ్చేవ్ పునరుద్ఘాటన

ఆస్టెర్లిట్జ్, జూన్ 21

సోవియట్ యూనియన్ యుద్ధాన్ని కోరడం లేదని నిరాయుధీకరణకు అణువరీక్షణ నిషేధానికి అది కృషి చేయగలదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ఇక్కడ కార్మికుల సమావేశంలో ఉద్ఘాటించాడు.

పెట్టుబడి దేశాలు సోషలిస్టుదేశాలపై దాడిచేసే పక్షములో వానికి సోషలిజంద్వారా తగుసమాధానము ఇవ్వగలదన్నాడు. సోవియట్ ప్రతినిధివర్గ నాయకునిగా కృశ్చేవ్ వారంరోజులపాటు రుమేనియాలో పర్యటించారు. బుకారెస్టునుండి ఆస్టెర్లిట్జ్ వరకు 250 మైళ్లు రైలులో ప్రయాణము చేశారు. తెలివా నిరాయుధీకరణ సంప్రదింపుల భగ్నంచేయాలని పశ్చిమ రాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని కృశ్చేవ్ అన్నాడు. అందోళన పోషలిస్టుదేశాలు రక్షణ దళాలు తగుస్థాయిలో ఉంచుకోవాలి [illegible] పోషణ కొరకై బలీయంగా ఉండాలని ఇందు కార్మికుల అధికశ్రమ అవసరమన్నాడు. పెట్టుబడిదారీ తత్వం నశిస్తున్నదని క్రొత్త జీవన వ్యవస్థ రూపొందుతున్నదని తెలిపాడు.

మైసూరులో వ్యవసాయ విశ్వ విద్యాలయం

స్థాపనకు అమెరికా సహాయం

బెంగుళూరు, జూన్ 21

మైసూరు రాష్ట్రంలో నెలకొల్పబడనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సహాయం ఇయ్యటానికి అవసరమైన నిధులను అమెరికా అంతర్జాతీయాభివృద్ధిసంస్థ (యు-ఎస్-ఏ-ఐ-డి) కేటాయించి పెట్టింది.

ఈ సంస్థ శాఖకు వ్యవసాయ విభాగపు డైరెక్టర్ ఆర్.జి. జాన్సన్ నిన్న ఇక్కడ ఈసంగతి వెల్లడించారు ఇక్కడ అయిదురోజుల పాటు ఏర్పాటు చేయబడిన యు-ఎస్-ఏ-ఐ-డి. వ్యవసాయ విభాగం వారి సమావేశ సందర్భంలో 50 మంది అమెరికన్ వ్యవసాయ నిపుణులు. కొందరు ఇండియన్ నిపుణులు పాల్గొంటున్నారు.

మైసూరులో ఏర్పడనున్న వ్యవసాయ విద్యాలయానికి అమెరికా ఇచ్చే సహాయం "పెద్దమొత్తంలో" ఉంటుందని అంటూ శ్రీ జాన్సన్, రాష్ట్రీయ సమన్వయ యూనివర్సిటీ స్థాపనకు శాసనం చేసినతరువాత అమెరికన్ సహాయం ఇయ్యబడుతుందనిచెప్పారు.

ఈ రోజు అంతకుముందు శ్రీ జాన్సన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు మల్లరాజ్ ఉర్సుతో వ్యవసాయ సమస్యలను చర్చించారు. వీరి చర్చను బెంగుళూరు ఆలిండియా రేడియో కేంద్రము వారు రికార్డు చేశారు. అమెరికా ఇయ్యజూపిన సహాయము కొత్త విశ్వవిద్యాలయానికి పుష్కలముగా సరిపోతుందని శ్రీ ఉర్సు అన్నారు.

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ ఎం ఎల్. భరద్వాజ (మధ్యన) డిప్యూటీ ప్రిన్సిపల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ సుర్జిత్‌సింగ్ (కుడి నుండి రెండవవారు) 21 న రాష్ట్ర సమాచార శాఖను సందర్శించారు. చిత్రంలో పి. ఐ. బి. (స్థానిక) అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌లు శ్రీ వేదుల రామశాస్త్రి సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ బూదర్ కూడా ఉన్నారు.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులపై పనులు ఆగవు: ముఖ్యమంత్రి

హైదరాబాద్, జూన్ 21

పోచంపాడు ఇరిగేషన్ ప్రాజెక్టు, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టులపై పనులు కొనసాగగలవనీ వీటికై మూడో ప్రణాళికలో కేటాయించిన మొత్తాలు పూర్తిగా వినియోగం కాగలవనీ నేడుముఖ్యమంత్రి శ్రీనీలంసంజీవరెడ్డి శాసనసభలో ప్రకటించారు.

శాసనభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యంకల్పించుచుని ఈ రెండు ప్రాజెక్టులకు ఎందుకు మంజూరీ ఆలస్యమౌతున్నదో ఆపరిస్థితులేమిటో ప్రభుత్వానికి తెలుసుననీ త్వరలోనే సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగలదనీ ఆశిస్తున్నాననీ అన్నారు. అంతకు పూర్వం ఇరిగేషన్ మంత్రికి బదులు వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి ఒకప్రశ్నకు ప్రాతపూర్వకంగా జవాబిస్తూపోచంపాడుప్రాజెక్టుకై మూడో ప్రణాళికలో నాల్గుకోట్లు కేటాయించబడగా యిప్పటికి అందుండి 60లక్షలు ఖర్చయ్యాయనీ మొత్తం 1491 లక్షల ఖర్చుతో నిర్మాణమయ్యేపోచంపాడు ప్రాజక్టువల్ల 3.4 లక్షల ఎకరాలు సాగుకు రాగలవనీ అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు సరైన అంచనాలుతయారుకాలేదనీ ఇంతవరకూ తొలివనులకై 16.24 లక్షలువ్యయమైందనీఈప్రాజెక్టుద్వారా 4.65 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తిఅవుతుందనీ శ్రీ బలరామరెడ్డి తెలిపారు.

విదేశాలకు కప్పలు, రొయ్యల ఎగుమతి

విదేశాలకు కప్పలు, కప్పళాళ్లు, రొయ్యల ఎగుమతికి పూనుకొన్నే ప్రయివేటు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం తగుసౌకర్యాలిస్తుందని ప్రశ్నోత్తరాల సమయంలో మత్స్య శాఖ మంత్రి శ్రీ ఎం. వల్లంరాజు చెప్పారు. వీటి ఎగుమతుల్ని ప్రోత్సహించేందుకు లక్షరూపాయలు వ్యయమైనదనీ ఒక సంస్థకు లైసెన్సు ఇవ్వబడిందనీకూడా ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గాని బెంగాల్‌లోగాని ప్రాంతీయ కప్పల పరిశోధన కేంద్రాన్ని కేంద్రం ఏర్పాటు చేయ సంకల్పిస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

ఒకేపద్ధతి గ్రామ పరిపాలన

ఆంధ్రలోను తెలంగాణలోను కూడా ఒకే పద్ధతి గ్రామ పరిపాలనను అమలుపరిచే విషయమై రాష్ట్ర ప్రభుత్వము తీవ్రంగా ఆలోచిస్తున్నట్లొక ప్రశ్నకు జవాబుగా రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెలిపారు. ఆంధ్రలోవలె తెలంగాణలో గ్రామాధికారులకు జీతాలులేవని వారు వసూలుచేసే శిస్తుమీద్దట కమీషన్‌వంటి దివ్యబడుతున్నదనీ ఆయన అన్నారు.

మరోప్రశ్న కాయన జవాబిస్తూ డిప్యూటీ కలెక్టర్ల నియామకం విషయంలో పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడంలేదన్నారు.

402 విత్తనాల గిడ్డంగులు

వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా రాష్ట్రములో 402 విత్తనాల గిడ్డంగులు నిర్మాణమైనాయనీ వాటిలో 1961-62లో 6819 టన్నుల వరి విత్తనాలు, 847 టన్నుల జొన్నధాన్యాలు 28 టన్నుల పప్పు దినుసులు, మరో 24 టన్నుల ఇతరవిత్తనాలు ఉంచబడ్డాయన్నారు. 1961-62 లోనే పంటల తెగుళ్ల నిరోధానికి 15.01 లక్షలు కేటాయించగా 14 లక్షలు మాత్రమే ఖర్చయిందన్నారు.

కాశ్మీర్ అవిభాజ్యమైనది

అమెరికన్‌లకు కృష్ణమీనన్ వివరణ

న్యూయార్క్, జూన్ 21

అమెరికన్‌లు తమ దేశ ఐక్యత కొరకై తీవ్ర అంతర్యుద్ధాన్ని జరిపారని దక్షిణాది రాష్ట్రాల విడిపోనివ్వలేదన్న చారిత్రక అంశాన్ని నేడు జ్ఞప్తికి తెచ్చుకోవాలని భారత రక్షణ మంత్రి కృష్ణమీనన్ అమెరికన్‌లకోరారు.

భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్యపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఇక్కడికి వచ్చిన కృష్ణమీనన్ రెండు గంటల టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ కాశ్మీర్ భారతదేశంలో అవిభాజ్య భాగమని భారతదేశం మతపాతికరహిత రాజ్యం కావున ఒక ప్రాంతములో అధికంగా ముస్లిములు ఉన్నందున అది పాకిస్తాన్‌కు చెందాలన్న సిద్ధాంతం అంగీకరింపబడదని పాకిస్తానుకు కాశ్మీర్‌ను క్రోడీకరించుకు హక్కులేదనీ ప్లెబిసైట్ జరుపాలనే ప్రాంతంలో ప్లెబిసైట్ జరుపుటకు హక్కులేదని వివరించారు. కాశ్మీర్ సమస్యను ప్లెబిసైట్ ద్వారా భారతదేశం పరిష్కరించనిచో ఈ అవకాశాన్ని కైనా వినియోగించుకొని లాభపడుతుందని న్యూయార్క్ టైమ్స్ ఈమధ్య సంపాదకీయంలో వ్రాయడాన్ని ప్రస్తావిస్తూ పశ్చిమ రాజ్యకూటమి మిత్రదేశమైన పాకిస్తాన్ కైనాతో స్నేహాన్ని నెరపుకొనడంలో సంతోషపడటమేకాక తనకు హక్కులేదని కాశ్మీర్ భూభాగంపై కమ్యూనిస్టు చైనాతో బేరమాడుతున్నదన్నారు.

మైసూరు ముఖ్యమంత్రిగా శ్రీ నిజలింగప్ప

మంత్రివర్గంలో 14 గురు మంత్రులు, 10 మంది ఉపమంత్రులు ఉంటారట

బెంగుళూరు, జూన్ 21

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప రాష్ట్రకాంగ్రెసులెజిస్లేచర్ పార్టీ నాయకునిగా నేటి ఉదయం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్నుకోబడినారు.

తొలుత మైసూరు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ శ్రీ ఎస్.ఆర్. కాంతి పార్టీనాయకత్వానికి ఇచ్చిన రాజీనామాను ఆమోదించింది.

నేటి మధ్యాహ్నానికి పూర్వమే నిజలింగప్ప ముఖ్యమంత్రిపదవిని స్వీకరిస్తారు. తన ఎన్నిక తరువాత నిజలింగప్ప పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటి మంత్రివర్గంలోని తొమ్మండుగురుమంత్రులను తనమంత్రివర్గంలో ఉంచుకుంటామని తమ వెంట వారుగూడా పర్యటనస్వీకారం చేస్తారని తెలిపారు.

తాము ఒక వారం రోజుల లోగా మంత్రిమండలి సభ్యుల పూర్తిజాబితాను నిర్ధంచేస్తామని ఈ లోగా ఒకమారు ఢిల్లీకి వెళ్ళిరావలసిఉంటుందనిఅక్కడ తాము చైర్‌మన్‌గాఉన్న ఇండియన్ ఆయిల్ కంపెనీ వ్యవహారాల గూడా చూచుకోవాల్సి ఉన్నదని నిజలింగప్ప చెప్పారు. మీ మంత్రివర్గంలో ఎంతమంది ఉంటారని అడుగగా పూర్వం తెలిపినంతేనని అనగా పద్నాలుగురు మంత్రులు, పదిమంది ఉపమంత్రులు ఉంటారని తెలిపారు. తమను ఏకగ్రీవముగా నాయకునిగా ఎన్నుకున్నందులకుపార్టీసభ్యులకుకృతజ్ఞతలుతెలిపారు.

నిజలింగప్ప పేరును శాంతి ప్రతిపాదించగా పాటిల్ బలపరిచాడు. సభ్యులు ఏకగ్రీవముగా శ్రీ నిజలింగప్పను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తరువాత నిజలింగప్పను శ్రీ కాంతి అభినందించారు.

నిజలింగప్ప మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

మైసూర్ శాసనసభ్యులిక గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసా నేడు మైసూర్ ముఖ్యమంత్రిగా శ్రీ ఎస్. నిజలింగప్పచే ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ నిజలింగప్పతోపాటు ఎస్. ఆర్. కాంతి, ఎమ్. వి. కృష్ణప్ప, ఎమ్. వి. రామారావు, ఆర్. ఎం. పాటిల్, యశోధరా దాసప్ప, కె. మల్లప్ప, డాక్టర్ నాగప్ప ఆల్వా, వీరేంద్ర పాటిల్, బి. రాచయ్య నూతన మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించబడినారు. వీరంతా కాంతి మంత్రివర్గంలో ఉన్నవారే.

ప్రమాణ స్వీకారం తర్వాత వీరందర్ని పుష్పమాలాలంకృతులు దేసి పటికి బెల్లం పంచిపెట్టారు గవర్నర్ పక్వాసా.

'ఆంధ్రప్రదేశ్'పై డాక్యుమెంటరీ

బొంబాయి, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాలలో సాధించిన అభ్యుదయాన్ని వివరిస్తూ ఫిల్మ్స్ డివిజను తయారు చేసిన ఆంధ్రప్రదేశ్ అన్న డాక్యుమెంటరీ చిత్రం ఈనెల 22వ తేదీన విడుదలవుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకృతి రమణీయ దృశ్యాలూ, చారిత్రక స్థలాలు, విద్యా, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో సాధించినఅభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళిక స్వయాపాలకు సంబంధించిన దృశ్యాలు ఈ చిత్రంలో పొందుపరచబడ్డాయి.

నాల్గు యు.ఎస్. రుణాలు

న్యూఢిల్లీలో ఒప్పందాలపై సంతకం

న్యూఢిల్లీ, జూన్ 21

295.2 మిలియను డాలర్ల మేరకు (సు-195 8 కోట్లు) అమెరికా ఇచ్చే నాలుగు రుణాలకు సంబంధించిన ఒప్పందాలపై ఆర్థిక మంత్రాగ కార్యదర్శి ఎల్-కె-ఝా భారతదేశములోని యు-ఎస్- రాయబారి జాన్ కెన్నత్ గాల్‌బ్రెత్ నేడు సంతకాలు చేశారు-

మూడవ ప్రణాళిక తొలి సంవత్సరానికయి 545 మిలియను డాలర్ల మేరకు విదేశ మారక ద్రవ్య రుణ సహాయాన్ని చేయ యునైటెడ్ స్టేట్సు భారతదేశానికి తన ఇష్టతను వ్యక్తముచేసింది- ఈ రుణములు పూర్వమే సంప్రదింపబడి ఈ సమాచారము ఈవరకే వెల్లడింపబడినది-

6.75 కోట్ల బాకీలో 2.37 కోట్లే వసూళ్లు

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిచే నిర్బంధ వసూళ్ల ఆరోపణల ఖండన

హైదరాబాద్, జూన్ 21

భూమి శిస్తు బకాయిలు, తకావీ బుణాల వసూళ్ళకై ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పూనుకొంటుందన్న ఆరోపణను నేడు శాసనసభలో రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రతిపక్ష నాయకుడు ఉపనాయకుడు అయిన శ్రీ పి. సుందరయ్య, శ్రీ నాగిరెడ్డి తేదలిచిన వాయిదా తీర్మానానికి జవాబిస్తూ ఖండించారు.

మంత్రి సమాధానం అనంతరం స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి వాయిదా తీర్మానాన్ని త్రోసిపేశారు. ఈ బకాయిల వసూళ్ళ ఉద్యమం ఈ నెలాఖరుకు అంతమౌతుందని కూడా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

తమ వాయిదా తీర్మాన ప్రతిపాదనపై మాట్లాడుతూ శ్రీ టి. నాగిరెడ్డి అనంతపురంలోను ఇతర రాయలసీమ జిల్లాల్లోను మూడేళ్ళుగా వరసగా వర్షాలు లేవనీ ప్రజలు అనంతపూర్ నుండి ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారనీ ఇటీవల వర్షాలు పడడం తెలిసి తిరిగి వస్తున్నారనీ ఇప్పుడే బకాయిల వసూలు ఉద్యమం అమలు జరపడం సబబుకాదనీ అన్నారు. సేద్యం చేసుకోడానికే ఖర్చులు లేకుండా ఉన్న రైతులవద్ద బకాయిల వసూళ్ళకు దిగువ స్థాయిలో ఉద్యోగులు నిర్బంధచర్యలు తీసుకుంటున్నారనిఆయన అన్నారు. శ్రీ నారాయణరెడ్డి కూడా సంక్షేమరాజ్యాలక్ష్యంగల ప్రభుత్వం ఇవ్వలేనైతే కుండి వసూళ్ళకు నిర్బంధచర్యలు అమలు జరుపడం కూడదన్నారు.

రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శిస్తు బకాయిల వసూళ్ళకై ఇవ్వబడిన ఆదేశాలను వివరించారు. ముఖ్యంగా సన్నకారు రైతులనుండివసూళ్లకు బలవంత పరచవద్దని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. వివిధ ప్రణాళికా పథకాలకై ధనం నిమిత్తం యీ వసూళ్ళ ఉద్యమం అవసరమౌతున్నదని మంత్రి తెలిపారు. వసూళ్ల నివేదికలు ముగ్గురు నల్గురు కలెక్టర్లమంది రావాల్సి ఉన్నాయనీ వసూళ్ళకై ఆస్తుల్ని వేలం వేసిన సంఘటన లేనీ ఎక్కడగాని ఉన్నట్లు కలెక్టర్ల నివేదికల్లో లేదనీ ఆయన అన్నారు. అనంతపూర్ జిల్లాలో వరసగా మూడేళ్ళ నుండి వర్షాలు లేని ప్రాంతాల్లో బకాయిలు మాఫ్ చేయబడ్డాయనికూడా మంత్రి చెప్పారు.

మొత్తం 6.75 కోట్లు బకాయిలు వసూలు కావల్సి ఉండగా 2.37కోట్లు మాత్రమే వసూలైందనీ దీన్నిబట్టే ప్రభుత్వం నిర్బంధ చర్యల ద్వారా వసూళ్లు సాగించడం లేదని స్పష్టం కాగలదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

ఢిల్లీ యూనివర్సిటీ కరస్పాండెన్స్ కోర్సు

న్యూఢిల్లీ, జూన్ 21

ఈ సంవత్సరం ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రారంభించే కరస్పాండెన్స్ కోర్సులో దేశపు వివిధ ప్రాంతాల మండి వాల్గు వందల విద్యార్థులు తీసుకోబడుతారని నేడు లోకసభలో విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి తెలిపారు.

దేశ పునర్నిర్మాణంలో స్త్రీలపాత్ర

సమాచార కేంద్రంలో గోష్ఠి

హైదరాబాదు, జూన్ 21

దేశనిర్మాణ కార్యక్రమాలలో స్త్రీలు ప్రముఖ పాత్రవహించాలని దేవదాయ ధర్మాదాయ శాఖమంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి నిన్న ఇక్కడ వక్కాణించారు.

హైదరాబాదులోని సమాచార పౌరసంబంధాల శాఖ సమాచార కేంద్రం అధ్వర్యాన నిన్నజరిగిన దేశ పునర్నిర్మాణంలో స్త్రీల పాత్రి అనే గోష్ఠికి ఆమె అధ్యక్షత వహించారు. దేశనిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనడానికి స్త్రీలకు విస్తృతావకాశాలను కల్పించాలని ఆమె అన్నారు. గృహాన్ని తీర్చి దిద్దే స్త్రీలు దేశ భవితవ్యతను కూడా తీర్చిదిద్ది పురుషులు సరియైన మార్గంలో నడిచేట్లు చేయగలరని సాంఘిక సంక్షేమ, విద్యారంగాలలో స్త్రీలు చేసే సేవను మరింతగా ఉపయోగించుకోవాలని ఆమె ఉద్బోధించారు.

శ్రీమతి యస్. కృష్ణకుమారి, రాణి కుముదినీ దేవి, ఆర్. యస్. రమాదేవి, వై. సీతాకుమారి, ఐ. సరస్వతీదేవి, కె. సీతామహాలక్ష్మి, డి. సరళాదేవి కూడా ప్రసంగించారు.

ప్రథమంలో శ్రీమతి శ్యామలాదేవి సభికులకు స్వాగతమిచ్చారు. శ్రీమతి శ్రీరాజ్యం నిస్సావందనసమర్పణ చేశారు.

సిలోన్ పార్లమెంటు

కొలంబో, జూన్ 21

సిలోన్ పార్లమెంటు సమావేశాన్ని గవర్నర్ జనరల్ విలియంగో పల్లన ముగింపుచేశారు. తిరిగి జులై 11నుండి సిలోన్ పార్లమెంటు సమావేశము ప్రారంభమవుతుంది.

అఖిలభారత సర్వీసులు

పెద్యోల్డు కులాలు తెగలకు ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, జూన్ 21

అఖిలభారత సర్వీసులలో పెద్యోల్డు కులాల వారికి 12 న్నర శాతం, పెద్యోల్డు తెగల వారికి 5 శాతం ఉద్యోగాలు ప్రత్యేకించారని ఆ పదవులకు వారిని నియమించడంలో తగినంత అభివృద్ధి జరిగిందని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తమ మంత్రిత్వశాఖ పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో తెలియచేశారు

1961 లో జరిగిన సమిష్టి పోటీ పరీక్షమేరకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు ఇండియన్ ఫారెస్టు సర్వీసులలో ఉద్యోగాలకుగాను యూనియను పబ్లికు సర్వీసు కమిషను సిఫార్సు చేసిన 112 మంది అభ్యర్థులలోనూ 26 మంది పెద్యోల్డు కులాల వారు, 6 మంది పెద్యోల్డు తెగలవారువున్నారని కూడ ఆయన వెల్లడించారు.

పెద్యోల్డుతరగతులు, పెద్యోల్డు కులాల వారిని ఐ.ఏ.ఎస్. మొదలైన పరీక్షలకు తయారు చేయడానికి అలహాబాదు విశ్వవిద్యాలయంలో ఒక శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారని, దక్షిణ భారత దేశంలో అట్టి కేంద్రాన్ని నెలకొల్పనున్నారని కూడ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియచేశారు.

2 లక్షల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, జూన్ 21

ఫ్యాక్టరీలు బహిరంగ మార్కెట్టులో అమ్ముకోడానికాను భారతప్రభుత్వం మరో రెండు లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర విడుదల చేసిందని కేంద్రీయ ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన చక్కెర, వనస్పతి డైరెక్టర్ శాఖ్యాలయం నేడొక పత్రికాప్రకటనలో వెల్లడి చేసింది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే మహాశక్తి గాంధీ గవర్నమెంట్ పిత్తుడుపొందిన డాక్టర్ రోహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవములో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చుము, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా సమ్మతంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 9 గం॥ నుంచి 1 వరకు సా॥ 5 గం॥ నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
బాంబల్లిచమన్, బ్లాక్ గార్డెన్ రోడ్
హైద్రాబాద్.

27 వ సారి లో వారం

సుబోధ్ ముఖర్జీ వారి

జంగ్లీ (ఈస్టుమ్యాన్ కలర్)

తా: సమ్మిళకపూర్, షైరాబాను.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ - జైకిషన్

దిల్‌షాద్ - హైద్రాబాద్

ఆటలు: 3.15, 6.30, 9.30.
8 వ వారము.
అమర్ ఛాయా చిత్రమందిర్
బాల్కా.
7 వ వారం!
చంద్రకాంత్— రాయ్‌చూర్
2 వ వారం!
సైదియా- పరంగాబాద్
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

శుభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
రా॥ 10-49 ధనిష్ఠ రా॥ 9 28
తె॥ వ॥ 4-14 మొదలు
(శాలివాహన శకము: 1-4-1884)
22-6-1962 శుక్రవారము

"వారలకు వేదవిహితాచారములు వలయు నదిప్రశస్తము హింసాప్రారంభ మాచరించుట యారయఁగా మేలొ కీడొ యంచిత మూర్తీ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 జూన్ 1962

శుక్రవారము

వ్యవసాయ రంగములో అధిక ఉత్పత్తి

—0—

మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి యగునంత వరకు మన దేశము ఆహార విషయములో చాలమట్టుకుస్వయం సమృద్ధము కాగలదని భావించబడుచున్నది. నిజానికి యీ విషయములో ఇప్పటికే చాల ఆలస్యము జరిగినదని చెప్పవలసియున్నది. మనకు కావలసిన ఆహారము పూర్తిగా మన దేశములోనే పండించుకొన లేకపోయినచో మనమెన్ని అభివృద్ధి ప్రణాళికలను అమలు గావించినప్పటికిని వాని వలన ఫలితము శూన్యమే కాగలదు. విదేశ వాణిజ్యములను ఆహారపు దిగుమతుల కొరకు వినియోగించుకొనుట అఖిలషణీయము కాజాలదు. మన దేశములో ప్రధానమైనవృత్తి వ్యవసాయ వృత్తి అయినప్పటికిని తిండిగింజల కొరకు మనము విదేశాల మీద ఆధారపడి యుండవలసి వచ్చుట మిక్కిలి దుస్సహమైన సత్యము.

భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చి యిప్పటికి పదునైదు సంవత్సరములు గడచిపోవుచున్నవి. ఈ పదునైదు సంవత్సరాలలో ఆహారోత్పత్తి కొరకు మనము గావించినకృషి దేశానికి అవసరమైన ఫలితాలనీయలేదు. అందుచేత మూడవ ప్రణాళికలో నైనప్పటికిని సత్ఫలితాలను సాధించవలెనని మన ప్రణాళికా కర్తలు నిశ్చయించినారు. అంతేకాదు; మూడవ ప్రణాళికలో మన ఉత్పత్తిలక్ష్యాలనుగూడ వీరు విర్ణయించినారు. పత్రికలలో ప్రకటితమైన ఒక వార్త ప్రకారము కేంద్ర వ్యవసాయ మంత్రిగారును, కేంద్ర ప్లానింగ్ మంత్రిగారును వ్యవసాయ ప్రణాళికల అమలును గూర్చి చర్చించి సత్వరముగా వ్యవసాయ ప్రణాళికలను అమలు గావించుటకు తీసికొనవలసిన చర్యలను గురించి కొన్ని నిర్ణయాలు గావించినట్లు తెలియుచున్నది. భూసార పరిరక్షణ, చిన్ననీటి పారుదల సదుపాయాలు మేలిరకపు విత్తనాలు, అవసరమైన యెరువులు మొదలైన వానిని రైతులకు అందుబాటులోనికి తీసుకొనిరావలసిన ఆవశ్యకతను గూర్చి గూడ ఈ యిద్దరు మంత్రులు చర్చించినట్లు తెలియుచున్నది.

కేంద్ర ఆహారశాఖ మంత్రిగారు బెంగుళూరులో జరిగిన ఒక సమావేశమందు ప్రసంగించుచు మూడవ ప్రణాళికలో నిర్ణీతమైన లక్ష్యాలను సాధించవలెనని ఉద్ఘాటించినారు. వ్యవసాయ ప్రణాళికల అమలు విషయమై పెచ్చు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలమీద కలదను సత్యమునుగూడ యీ సందర్భమున గుర్తించ వలసియున్నది. కేంద్ర వ్యవసాయ, ప్రణాళికా శాఖల సంపూర్ణసహకారముతో రాష్ట్ర వ్యవసాయశాఖలు పురోగమించవలసియున్నది. భిన్న రాష్ట్రాలలోని వ్యవసాయ పరిస్థితులు భిన్నముగా నున్నవి. అందుచేత స్థానిక పరిస్థితులను దృష్టిలో నుంచుకొని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖలు ఇతోధిక శ్రద్ధతో ముందంజ వేయవలసియుండును. మూడవ ప్రణాళికలో ఒక సంవత్సరము గడచిపోయి రెండవ సంవత్సరము ప్రారంభమైనది. అందుచేత వ్యవసాయ ప్రణాళికల అమలు కొరకు చురుకుగా పనిజరుపవలసియుండును. మనదేశ పరిస్థితుల దృష్ట్యావ్యవసాయపుపనులకొరకు పెద్ద యంత్రాలను ఉపయోగించుట సమంజసము కాజాలదు. కాని కలుపుతీయుట, పురుగులను తొలగించుట మొదలైన పనులకొరకు ఆధునిక పరికరాలను ఉపయోగించ వలసిన అవసరమున్నది. అందుచేత వ్యవసాయములో ఆధునిక పరికరాల ఉపయోగమును గూర్చి రైతులకు కావలసిన సదుపాయాలను చేయవలసి యుండును.

మన దేశములో అనేక ప్రాంతాలయందు రైతులింకను కొన్నినూర్ల సంవత్సరాల క్రిందటి పద్ధతులనే అనుసరించుచున్నారు. ఆధునిక వ్యవసాయ విజ్ఞానముయొక్క లాభమును మన రైతులు పొందవలసియున్నది. పాతకాలపు పద్ధతులను అనుసరించుటవలన మన రైతులు ఉత్పత్తులను పెంచలేకపోవుచున్నారు. ప్రభుత్వ వ్యవసాయశాఖలు రైతుకు యీ మార్గమున తగిన సహాయము చేయవలసియుండును. తగిన పెట్టుబడిలేని దీనస్థితిలో నున్న చిన్నరైతుకు సరియైన విజ్ఞానము, సకాలములో ఆర్థిక సహాయము లభించవలసి యుండును.

ఎరువుల ఉపయోగములో మన రైతు చాల వెనుకబడియున్నాడు. మేలిరకపు విత్తనాలుకూడ మన రైతుకు లభించని నిదర్శనాల నెన్నింటినో చూపవచ్చును. మంచి యెరువుల ఉపయోగమువలన రైతు తన పంటను మూడు, నాలుగు రెట్లవరకు పెంచగలిగిన అవకాశము కలదు. అందుచేత రైతుకు యెరువుల ఉపయోగమును గూర్చి అవసరమైన విజ్ఞానముతో పాటు సకాలములో ఆయెరువులు లభించు సహాయమును గూడ చేయవలసి యుండును. మూడవ ప్రణాళికలో ఆహార స్వయం సమృద్ధిని సాధించుటకు సంపూర్ణమైన కృషి జరుగవలసియున్నది.

—

రాష్ట్రపతి సానుభూతి సందేశం

న్యూఢిల్లీ, జూన్ 21

సుధ్మదదేవు సమీపములో బస్సు ప్రమాదము జరిగినందుకు తమ విచారము తెలుపుతూ జమ్ము-కాశ్మీరు సదరు రియాసత్‌కు రాష్ట్రపతి ఈ క్రింది సందేశము పంపారు. సుధ్మదదేవు సమీపములో జరిగిన బస్సు ప్రమాదములో కొంతమంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలు తగిలాయనీ విని నేనెంతో విచారించాను గాయపడిన వారికి, చనిపోయినవారి కుటుంబాలకూ నా హృదయ పూర్వకమైన సానుభూతి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్యకలాపాలు

గిడ్డంగుల నిర్మాణం స్థల సేకరణకు డబ్బు కేటాయింపు

హైద్రాబాద్, జూన్ 21

వ్యవసాయశాఖకార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు చైయిర్మన్‌గా కల ఆంధ్రప్రదేశ్ స్టేటు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 1962-63 సంవత్సరపు బడ్జెట్‌ను ఆమోదించింది. వర్తమాన సంవత్సరానికి ఉద్దేశింపబడిన వ్యయం రు. 2,57 వేలు. ఈ కార్పొరేషన్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ మిర్జా అన్వర్ బేగ్.

ఈ బోర్డు సమావేశములో 1960-61 సంవత్సరపు డైరెక్టర్ల నివేదికను, ఈ సంవత్సర కార్యక్రమం ఆమోదించబడింది

1962-63 సంవత్సర బడ్జెటులో రు-8 లక్షలు గోదాముల నిర్మాణానికి పూర్వ హైద్రాబాద్ రాష్ట్ర ట్రస్టు ఫండ్ గోదాముల కొనడానికి రు- 6 లక్షలు స్థలాలుకొనడానికి రు 175 వేలు ప్రత్యేకించ బడినవి. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 21 గిడ్డంగులు 31 శాఖలుఉన్నాయి.

వర్తమాన సంవత్సరంలో పదిహేను గిడ్డంగులు తెరువబడుతాయి. 1962-63 కొరకయి లక్ష క్వింటల్ లభ్యాన్యం కార్పొరేషన్ వద్ద నిలువ ఉన్నది. దీనిపై రు. 210 వేలు అడ్వాన్సుగా ఇవ్వబడినది. ఇప్పుడు ఉన్న నిలువ 311 వేల క్వింటల్‌లు. ప్రొద్దుటూరు కేంద్రములో 40 వేల క్వింటల్‌లు నిలువ కలదు. దీనితర్వాత నెల్లూరు కేంద్రంలో 37 వేల క్వింటల్‌ల నిలువ ఉన్నది.

కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు మన రాష్ట్రంలో పది కేంద్రాలున్నాయి. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అనుమతింపబడిన పేర్ల ధనము కోటిరూపాయలు. ఇందు రెండవ ప్రణాళికా కాలములో రు. 15 లక్షలు విడుదల చేయబడింది. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో రు. 20 లక్షలు పేర్ల కొనుగోలుకు అనుమతింప బడగలదు. కార్పొరేషన్ పేర్ల ధనాన్ని కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషను మరియు రాష్ట్ర ప్రభుత్వం సమానప్రాతిపదికపై పెట్టి స్టాయి- వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండ్ పొదుపు డబ్బును కల్పించ బోరు సూత్రప్రాయంగా ఆమోదించింది. ఉద్యోగుల పేతనాలు కూడా తత్సమ్య రాష్ట్ర ప్రభుత్వపు పేతనాల పరిరంపునకయి రూపొందించిన ప్రాతిపదికపై పరిరంప బోర్డు అంగీకరించింది- ఆ ముచాల వలసి. విజయనగరం, ప్రొద్దుటూరు, కాకినాడ, జోన్‌లలో గోదాముల నిర్మాణానికి స్థలంకొనాలని కార్పొరేషన్ నిర్ణయించింది- ఖమ్మం భోనగిరి అడచర్ల కర్నూలు కడప చిత్తూరు నెల్లూరులలో గోదాముల నిర్మాణం జరుగుతున్నది.

శ్రీనగర్‌లో సోవియట్ ప్రదర్శనం

శ్రీనగర్, జూన్ 21

సోవియట్ ఛాయా చిత్రాలవున్నశాల ప్రదర్శనం శ్రీనగర్‌లో ప్రారంభమైంది. ఈ ప్రదర్శనాన్ని నాలుగు రోజులలో దాదాపు 8000 మంది చూశారు: ప్రదర్శనం అద్భుతంగా వుందని ప్రేక్షకుల పుస్తకములో వ్రాశారు.

ఇప్పుడు శ్రీనగర్‌లో సోవియట్ చలనచిత్రోత్సవం కూడా జరుగుతూంది. వండలాదిప్రేక్షకులు ప్రతాప్ పార్కులో గగారిన్ రోదసీ యాత్రను గురించిన చిత్రాన్ని "తొలి అణు విద్యుత్ కేంద్రం" "అన్‌యూజువల్ మాచ్" అనే చిత్రాలూ చూశారు. ఇస్లామియా కాలేజీ ముందున్న పార్కులో యీ చిత్రాలూ, "శాస్త్ర విజ్ఞానానికిగలి స్థానం" అనే చిత్రమూ ప్రదర్శించబడ్డాయి సోవియట్ శాస్త్ర విజ్ఞాన, సాంకేతిక విజయాలగురించి, ఉన్నత విద్యగురించ తెలిపే చిత్రాలు బాగా ప్రజాదరణను చూరగొన్నాయి.

భారతదేశాన్ని గూర్చి గ్రంథాలు

జపాను విశ్వవిద్యాలయానికి బహూకరణ

న్యూఢిల్లీ, జూన్ 21

జపానులోని భారత రాయబారి శ్రీ లాక్షిమెహోత్రా భారత దేశాన్ని గురించిన కొన్ని గ్రంథాలను భారత ప్రభుత్వము తరపున, ప్రజల తరపున టోకియోలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఒకటైన అంతర్జాతీయ క్రైస్తవ విశ్వవిద్యాలయానికి బహూకరించారు. ఈ బహుమతి ప్రభాతోత్సవము విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగింది. ఆ సందర్భములో భారతరాయబారి యీ పుస్తకాలను ఆ విశ్వవిద్యాలయాధ్యక్షులు, శ్రీ నాబుషిగేయుకాయ్‌కి లాంఛనముగా అందజేశారు.

ఆర్థిక విషయాలలో ప్రజలకు సాయం

కాంగ్రెస్ కార్యకర్తలకై కార్యక్రమాన్ని రూపొందించాలని కాంగ్రెస్ అధ్యక్షుల ప్రకటన

కర్నూలు జూన్ 21

"దేశంలోని కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలకు అర్థికంగా సహకరించే కార్యక్రమాలను రూపొందించుటకు ప్రయత్నించడమే తన ధ్యేయమని" కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నిన్న ఉదయం జిల్లాకాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పైవిధముగా తెల్పారు

ఈ సమావేశానికి మాజీ ప్లానింగు మంత్రి శ్రీ విడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య స్వాగతం తెల్పారు.

శ్రీ వి. రంగారెడ్డి మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయి కర్నూలు వచ్చినదని, ముఖ్యంగా కర్నూలు జిల్లావారమంతా అదృష్టవంతులమని తెల్పారు. తర్వాత శ్రీ సంజీవయ్యకు మనము సంపూర్ణ సహకారంతోపాటు అధ్యక్షుడుగా శ్రీ సంజీవయ్యచేసే ప్రతి తీర్మానాన్ని ఆదరణలో పెట్టడము మన కర్తవ్యమని తెల్పారు. ముఖ్యంగా ప్రణాళికలవల్ల సామాన్యప్రజలకు ఎంతవరకు లాభం కలిగినదో సమీక్షించుటకు ఒక ప్రత్యేక సంఘంద్వారా తెలుసుకోవాలన్నారు. శ్రీ సంజీవయ్య ఈవాడు ఆంధ్రరాష్ట్రానికేకాదు కేంద్ర: ఆంధ్ర రాష్ట్రాలకు కాంగ్రెసు ఆశయాలను ఆదేశించే నాయకుడు" అన్నారు.

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు "నేను అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ప్రప్రథమంగా జిల్లా కాంగ్రెసును చూడడము మన జిల్లాకే ముఖ్యంగా గ్రామాలలో నివసించే పేద ప్రజానీకానికి, ప్రతివీడవాడికి అర్థికంగా తన జీవనభృతిని కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యమున్నదన్నారు. తర్వాత ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ పదవుల్లోవుండే నాయకులు న్యాయబుద్ధితో చేయాలన్నారు "అయ్యవారు పరిగ్గావుంటేపిల్లలు బాగుంటారు"అనే సామెతలాగా నాయకులు సరిగ్గా వుంటే కార్యకర్తలు సరిగ్గావనిచేస్తారు' ఇకపోతే మహిళలు, యువకులకు ఎక్కువ స్థానాలు కల్పించాలన్నారు.

శ్రీ పి- వెంకటసుబ్బయ్య వందన సమర్పణచేశారు- (స్వ- వి-)

చేనేత పరిశ్రమకు ఉపయోగపడే కొత్త పద్ధతి

లండన్, జూన్ 21

వస్త్రాలను నేసేప్పుడు అడ్డపోగు తప్పితే మరేది పడుగులోనికి పోనవసరంలేని నేతపద్ధతిని మాంచెస్టర్‌లోని సైన్సు, సాంకేతిక కళాశాల రూపొందించినది, నేతలో పడుగులో ఏర్పడే ముక్కోణంలోనుంచే పోగును పంపిస్తారు. దారంతప్పితే పరికరంవంటి దానినే మీ వస్త్రంలోనికి పంపించవలసిన అవసరంఉండదు గాలి, నీటివంటి వాటి అవసరం ఉండదు. ఈ పద్ధతిలో వస్త్రాలు నెయ్యడానికి మామూలు పద్ధతిలో జరిగేపనికి రెండింతలపని పరిమిత వ్యవధిలో జరుగుతుంది.

ఆచార్య జె జె. విన్‌సెంట్ రూపొందించినారు ఈ పద్ధతిని. ప్లాస్టిక్ రోలర్స్ రెండువేగంగా తిరుగుతూ ఉంటవి. వాటిమధ్య పోగు ఉంటుంది. సెకండుకు 400 అడుగుల నూలవస్త్రం అడుగుల పొడవు వరకూ పోగు పోతూంటుంది. పని అవసరాన్నిబట్టి వేగాన్ని తగ్గించవచ్చు (రోలర్) నూలు వృథా కానవసరం లేకుండా తెంచేముందు వదులుచేస్తారు. తరువాత రెండు చివరలనూ (యంత్రంసహాయంతో) కొత్తనూలుకు అతికించుతారు.

కాంగోలో బి. సి. జి. టీకాల కేంద్రం

రియోపాల్డువిల్లి, జూన్ 21

రియోపాల్డువిల్లిలో లక్ష్యాన్ని సమితి ఆధ్వర్యంక్రింద గల భారతీయ ఆస్పత్రిలో బి. సి. జి. టీకాల కేంద్రం నెలకొల్పారు. కాంగోలోని యిట్టి కేంద్రం మొదటిసారిగా ఏర్పాటు చేశారు. కాంగోలోని సమితి దళాల సేనాని లెఫ్టినెంటు జనరలు కెల్విడి గూల్బి యీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం అధిపతి మేజరు ఆర్. యన్ గుప్తా అనేకమంది కాంగోలీస్ పిల్లలను పరీక్షించారు.

కర్నూలులో కాంగ్రెసు అధ్యక్షుని స్వాగత విశేషాలు

కర్నూలు, జూన్ 21

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మొన్న హైదరాబాదునుండి కర్నూలు వచ్చినప్పుడు ఆయనకు రైల్వే స్టేషనులో దాదాపు పదివేలమంది అఖండ స్వాగతము చెప్పారు- జిల్లా కాంగ్రెసు ఇంకా తదితర ప్రజాసంస్థల తరపున ఘనస్వాగతము తెల్పారు- శ్రీ సంజీవయ్యకు స్వాగతము చెప్పటానికి ఎండలో దాదాపు 12 గంటల నుండి 2.30 వరకు రైల్వేస్టేషనులో గుమికూడారు- రైలు ఆగిన వెంటనే పెట్టెలోనుండి దిగడానికి దాదాపు పదినిమిషాలు పట్టింది-తర్వాత ప్లాట్‌ఫారం నుండి బయటికి రావడానికి గంటపట్టినది-కర్నూలు చరిత్రలో ఇది వరకెన్నడు జరుగలేదు-

తర్వాత రైల్వే ప్లాటుఫారములోనే వేదికను నిర్మించడమువల్లవేదికపైన శ్రీ సంజీవయ్యరాగా శ్రీయుతులు నివర్తి వెంకటసుబ్బయ్య జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి శాసన సభ్యులు శ్రీ కె.బి-నరసప్ప. శ్రీ యి- అయ్యపురెడ్డి, శ్రీ బి-సి-శివారెడ్డి (ఎం- ఎల్- సి) కె- ఇ- మారన్న, ఎస్- వాగప్ప శ్రీమతి వై-వి- శేషమ్మ; శ్రీ సి-వి- తిమ్మారెడ్డి, పి- పుల్లారెడ్డి, సి- వెంగయ్య, భాస్కరరెడ్డి (కోమరోలు). శ్రీ టి తిమ్మయ్యశెట్టి, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ పాలాది రామయ్య, జొన్నలగడ్డ పద్మనాభయ్య. అబ్దుల్ రహమాన్ ఖాన్, మహబూబ్ అలిఖాన్ (మున్సిపల్ చైర్‌మెన్) యింకా తదితరులు ఉన్నారు-

తర్వాత జీపులో స్థానిక ప్రభుత్వ అతిథి గృహము చేరారు-

విమ్మట మున్సిపల్ సన్మాన సభకు హాజరయినారు- శ్రీ ఎ. లక్ష్మారెడ్డి ప్రార్థనానంతరము శ్రీమతి వై-వి-శేషమ్మ స్వాగతోపన్యాసాన్ని శ్రీ సంజీవయ్యకు సమర్పించారు. అంతకు ముందు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ మహబూబ్ అలిఖాన్ శ్రీ సంజీవయ్య గుణగణాలను గురించి మాట్లాడినారు- కాంగ్రెసు అధ్యక్షుడు సముచితరీతిగా సమాధానమిచ్చారు- శ్రీ కె. లక్ష్మణసింగ్ కాకూర్ సమర్పణచేశారు-

సాయంత్రము కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను పూలతో అలంకరించిన జీపులో దాదాపు 100 కారెడ్డులతో ఊరేగింపుగా బహిరంగమైన పూరేగింపు చేశారు. ఊరేగింపుముందర వివిధ వేషాలు:-

పెద్దపులి వేషాలు: వివిధ వాయిద్యాలతో కొండారెడ్డి బురుజు దగ్గరికి రావడానికి మూడు గంటలు పట్టింది- దారిపొడుగునా స్త్రీలు, పురుషులు మిద్దెలపైనుండి పూలవర్షాన్ని కురిపించారు-బాణాసంచారముతో పూరేగింపుచేశారు-

తర్వాత జరిగిన బహిరంగసభకు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు- తర్వాత జిల్లా కాంగ్రెసు తరపున శ్రీ కె. వి. నరసప్ప (ఎం.ఎల్.ఎ) పట్టణ కాంగ్రెసు తరపున శ్రీ పాలాది రామయ్య భారత ట్రేడ్ యూనియను కాంగ్రెసు తరపున శ్రీ కె. లక్ష్మణసింగ్ కాకూర్ అభల వెనుకబడిన జాతుల సంఘము తరపున శ్రీ కె. ఇ. మాదన్న, శ్రీ ఎస్- వాగప్ప ఇంకా తదితర ప్రజాసంస్థ తరపున స్వాగత సన్మాన పత్రాలను సమర్పించారు-

తర్వాత శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య స్వాగతము చెప్పుతూ శ్రీ సంజీవయ్య రాష్ట్రపతి కావాలని కోరినారు- తర్వాత రాష్ట్రపతి పెండేకంటి వెంకటసుబ్బయ్య. శ్రీ కల్లూరు సుబ్బారావు మాట్లాడినారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య గౌరవార్థమై శ్రీ జంపాల ఈశ్వరయ్య గొప్ప విందుచేశారు.

రాష్ట్రంలోని శాశ్వత కాటక ప్రాంతాలు

తోడ్పడేందుకు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగ పథకం

హైద్రాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర మైసూర్‌లలో ఎప్పుడూ కాటక పరిస్థితులకు గురిఅవుతుండే ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగం ఒక ముసాయిదా ప్లానును సిద్ధం చేసింది.

శ్రీ వి- విశ్వేశ్వరరావు (కర్నూలు) వేసిన ప్రశ్నకు సమాధానంగా ఈ పథకం వివరాలు నేడు రాష్ట్ర శాసన సభలో తెలుపబడినవి- దీర్ఘకాలంగా కాటకానికిగురిఅయ్యేఈప్రాంతాలలో శాశ్వతచర్యలు ఈ పథకాన్ని అనుసరించి తీసుకోబడుతవి- ఈ మూడు రాష్ట్రాలలో కలిసి ఇట్టి కాటకప్రాంతము 97780 చదరపు మైళ్ళున్నది- ఈ ప్రదేశంలో ఉండే జనాభా 227 లక్షలు- ఈ మూడు రాష్ట్రాలలో కెల్ల ఆంధ్రప్రదేశ్‌లోనే 61 శాతం కాటక ప్రాంతాలున్నాయి- కావుల త్రవ్వకం చిన్న నీటివనరుల ఏర్పరచడములో ఈ పథకాన్ని అనుసరించి జరుగుతుంది- వ్యవసాయ సంబంధమైన ఉపవృత్తులకు సహాయం ఇవ్వబడుతుంది- భూముల అభివృద్ధి పనుల పెంపకం పశుపోషణ పట్టుపురుగుల పెంపకంలాంటి కార్యక్రమాలు చేపట్టబడుతవి-

—...

జాతీయ స్కాలర్ షిప్పుల పథకం

24 వందలు ఇవ్వబడుతాయని కేంద్ర విద్యా మంత్రాంగ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21

జాతీయ స్కాలర్ షిప్పుల పథకం క్రింద భారత ప్రభుత్వం మెట్రికు లేషను, హైయ్యరు సెకండరీ వాట్యి సమానమైన పరీక్షల ఫలితాల ఆధారంగా 1800 స్కాలరు షిప్పులూ. ఇంటర్మీడియేటు పరీక్షా ఫలితాలను బట్టి 600 స్కాలర్ షిప్పులూ, మొదటి డిగ్రీకి పరీక్ష ప్యాసు, ఆనర్సుల ఫలితాలాధారంగా 200 స్కాలరు షిప్పులూ యిస్తారని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ వేరొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలోయింకా యిలావుంది- 1962-63వ సంవత్సరానికి కూడ 1961-62లో యిచ్చినన్ని స్కాలర్ షిప్పులే యిస్తారు. అయితే ఒక్కొక్క రాష్ట్రంలో స్కాలర్ షిప్పుల సంఖ్యలో తేడావుండవచ్చు. వివిధ పరీక్షలలోనూ ఉన్నత స్థానాలు వచ్చిన విద్యార్థులు ఈ స్కాలరు షిప్పులకు సంబంధించిన వివరాలు కేంద్ర విద్యామంత్రిత్వశాఖనుంచి లేక రాష్ట్ర ప్రభుత్వాలనుంచి పొందవచ్చును. 1962-63వ సంవత్సరానికి ఈ స్కాలరుషిప్పులకు ఎంచుకున్న విద్యార్థుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో ప్రముఖ పత్రికలకు వారి పేర్లు ప్రచురణార్థం విడుదల చేస్తారు.

—

తిరుపతి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

తిరుపతి, జూన్ 21

తిరుపతి మునిసిపాలిటీ చైర్‌మన్‌పై గత సాయంత్రం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో అవిశ్వాసతీర్మానం ఆమోదించబడింది. ఈతీర్మానాన్ని పి.ఎస్. గురవారెడ్డి ప్రతిపాదించారు. దీనికి అనుకూలముగా 18 ఓట్లు, వ్యతిరేకముగా నాలుగు ఓట్లు వచ్చాయి.

భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తి సమూనాలు

తయారీలో రష్యన్ ప్రవీణులచే భారత ఇంజనీర్లకు శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 21

భారతదేశములో భారీవిద్యుచ్ఛక్తి పరికరాల ఉత్పత్తి సమూనాల తయారీలో భారతఇంజనీర్లకుశిక్షణ ఇవ్వడానికిసోవియట్ రష్యాసాంకేతికసహాయం సమకూర్చడానికి సోవియట్ రష్యాకు చెందిన మెస్సర్స్ ప్రామాషిఎల్స్పోర్టు సంస్థ హెవీ ఎలక్ట్రికల్సు లిమిటెడ్ (ఇండియా) సంస్థ ఒక ఒప్పందముపై సంతకాలు చేశాయి.

ఉత్తరప్రదేశ్‌లోని హరిద్వారము వద్ద రష్యా సహకారముతో నెలకొల్పనున్న భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీకి సమగ్రమైన ప్రాజెక్టు నివేదిక తయారుచేయడానికి క్రిందటినెల 15న చేసుకున్న ఒక ఒప్పందానికి ఈ ఒప్పందము అనుబంధముగా చేయబడము జరిగింది. భారత ఇంజనీర్లు ఈ శిక్షణపొందిన తర్వాత వారిని ఉన్నత శిక్షణకు రష్యా పంపుతారు.

రష్యన్ అధ్యాపకుల సహాయంతో భారతఇంజనీర్లకు ఇట్టి శిక్షణ ఏర్పాట్లు దేశములోనే కల్పించడము యిదే తొలిసారి. ఇందువల్ల విదేశాలలో శిక్షణ కాలము గడువు తగ్గడమేగాక సోవియట్ రష్యాలో ఉన్నత ప్రత్యక్ష శిక్షణపొందడానికి ప్రాతిపదిక విజ్ఞానం అలవడగలదు.

పశ్చిమ జర్మనీచే ముద్రణాలయం బహూకరణ

వాచకాల తయారీకి ఆస్ట్రేలియా, స్వీడన్లనుండి కాగితం విరాళంకూడా

న్యూఢిల్లీ, జూన్ 21

